## సీసీఎఫ్‌గా ఎస్ శాంతారాం

మంచిర్యాల ఏసీసీ, అక్టోబర్ 30 : కవ్వాల్ టైగర్ రిజర్వు, కాళేశ్వరం సర్కిళ్ల సీసీఎఫ్ (చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్టు)గా ఎస్. శాంతారాంకు పూర్తి బాధ్యతలు అప్పగిస్తూ ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్టు హైదరాబాద్ కార్యాలయం నుంచి సోమవారం ఉత్తర్వులు వెలువడ్డాయి. ఇంతకుముందు సీసీఎఫ్‌గా విధులను నిర్వర్తించిన వినోద్ కుమార్ నేడు రిటైర్డు కానున్నాడు. ప్రస్తుతం శాంతారాం పీసీసీఎఫ్ హైదరాబాద్ కార్యాలయంలోని సోష ల్ ఫారెస్టు విభాగంలో పని చేస్తున్నాడు. త్వరలోనే బాధ్యతలు చేపట్టనున్నట్లు సమాచారం.

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

★ రామకృష్ణ గ్రూప్ (TS & AP No. 1) Hyd., VJA. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు వర్కర్లు (M/F) కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు కమీషన్: 5,000/-. Ph: 9281452833, 6281208600.
NT-320535

CHANGE OF NAME

★ I, MUDAVATH CHENDRU, S/o. Ramulu, R/o. H.No. 3-50/2, Gundaram, Rajanna Sircilla, TS., have Changed My Name as MUDAVATH CHANDU, S/o. Ramulu.
NT-320720

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
నిర్మల్: 91827 77671, 91827 77677



ఆదిలాబాద్‌లో జరిగిన సమావేశానికి హాజరైన కార్యకర్తలు

# సేవ్ కాంగ్రెస్ ఫ్రం ఆర్‌ఎస్‌ఎస్

ఆదిలాబాద్, అక్టోబర్ 30 (నమస్తే తెలంగాణ) : ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లావ్యాప్తంగా కాంగ్రెస్ టికెట్ల పంచాయతీ రోజురోజుకూ ముదురుతోంది. అధిష్టానం నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ నాయకులు, కార్యకర్తలు ఆందోళనబాట చేపట్టారు. ఆదివారం ఆదిలాబాద్ నియోజకవర్గంలో మైనార్టీ నాయకులు రాజీనామాలు చేయగా, సోమవారం ఆదిలాబాద్, బోథ్ నియోజకవర్గాల్లో సమావేశాలు నిర్వహించారు. ఇచ్చోడలో ర్యాలీ నిర్వహించి బోథ్ అభ్యర్థిని మార్చాలని డిమాండ్ చేశారు. ఆదిలాబాద్‌లో 'సేవ్ కాంగ్రెస్ ఫ్రం ఆర్‌ఎస్‌ఎస్' పేరిట సమావేశం ఏర్పాటు చేశారు. ఆదిలాబాద్ టికెట్‌ను కాంగ్రెస్ అధిష్టానం ఆర్‌ఎస్‌ఎస్ కార్యకర్త కంది శ్రీనివాస్‌రెడ్డికి అమ్ముకున్నదని నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. తాను చనిపోతే ఆర్‌ఎస్‌ఎస్ కండువా కప్పాలని సూచించిన వ్యక్తికి టికెట్ ఇస్తే ముస్లింలు ఓట్లు ఎలా వేస్తారని పేర్కొన్నారు. పార్టీని ప్రజల నుంచి దూరం చేయడానికే కాంగ్రెస్ పెద్దలు ఈ నిర్ణయం తీసుకున్నారని కార్యకర్తలు నిప్పులు చెరిగారు. ఎన్నో ఏళ్లుగా పార్టీ జెండాను మోస్తూ కష్టకాలంలో పార్టీకి అండగా ఉన్న నాయకులను కాదని ఇతరులకు సీట్లు ఎలా ఇస్తారని మండిపడ్డారు. ఆదిలాబాద్ టికెట్‌ను అధిష్టానం అమ్ముకుంటే ఎన్‌ఆర్‌ఐ కంది శ్రీనివాస్‌రెడ్డి కొన్నారని ఆరోపించారు.

### రాజీనామా చేస్తా.. కానీ.. ఆర్‌ఎస్‌ఎస్ కార్యకర్త కోసం పనిచేయను : ఆదిలాబాద్ డీసీసీ అధ్యక్షుడు సాజిద్‌ఖాన్

కాంగ్రెస్ అధిష్టానం టికెట్ ఇచ్చిన ఆర్‌ఎస్‌ఎస్ కార్యకర్త కంది శ్రీనివాస్‌రెడ్డి కోసం పనిచేసే ప్రసక్తి లేదని, అవసరమైతే రాజీమానా చేస్తానని డీసీసీ అధ్యక్షుడు సాజిద్‌ఖాన్ స్పష్టం చేశారు. అధిష్టానం నిర్ణయాన్ని తాను వ్యతిరేకిస్తున్నామని, ఓడిపోయే వ్యక్తికి టికెట్ ఎందుకు ఇచ్చారని ప్రశ్నించారు. కంది శ్రీనివాస్‌రెడ్డి కార్యకర్తలకు కనీస గౌరవం ఇవ్వకుండా ఇష్టానుసారంగా ప్రవర్తిస్తారని జిల్లా నాయకులను అల్లిగాడు, మల్లిగాడు అని సంబోధించే వ్యక్తిని ఎలా మద్దతు ఇవ్వాలని మండిపడ్డారు. ఎన్‌ఆర్‌ఐగా ఉంటూ పార్టీ టికెట్ కోసం బీజేపీలో చేరిన వ్యక్తి, అక్కడ టికెట్ రాదని తెలుసుకుని కాంగ్రెస్‌లో చేరారని.. డబ్బులు పోసి టికెట్ కొనుకున్నారని మండిపడ్డారు. కష్టకాలంలో జెండా మోసిన తనతోపాటు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సుజాత, సీనియర్ నాయకులు సంజీవరెడ్డిని కాదని డబ్బులున్న కంది శ్రీనివాస్‌రెడ్డికి పార్టీ టికెట్ ఇచ్చిందన్నారు. అధిష్టానం నాయకులు టికెట్‌ను అమ్ముకున్నారని ఆయన ఆరోపించారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో పార్టీ కోసం పనిచేసిన వారిని కాదని పారాచ్యూట్ నాయకులైన మథోల్ నుంచి నారాయణరావు పటేల్, ఆసిఫాబాద్ నుంచి శ్యాంనాయక్‌లకు అధిష్టానం టికెట్ ఇచ్చిందన్నారు. టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి టికెట్ల పంపిణీ విషయంలో తప్పులు చేశారని అన్నారు. డబ్బులతో టికెట్ కొనుగోలు చేసిన వ్యక్తి గెలిస్తే వచ్చే సర్పంచ్, మున్సిపల్, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో పార్టీ టికెట్‌లు అమ్ముకుంటాడని, సామాన్య కార్యకర్తలు నష్టం కలిసే అవకాశం ఉండదన్నారు. కంది శ్రీనివాస్‌రెడ్డి డబ్బులున్నాయనే అహంకారంతో పార్టీ సీనియర్‌లు, కార్యకర్తలను పట్టించుకోడని ఆగ్రహం వ్యక్తం చేశారు.

### కార్యకర్తల నిర్ణయానికి కట్టుబడి ఉంటా: గండ్రత్ సుజాత

ఆదిలాబాద్ నియోజకవర్గ విషయంలో కార్యకర్తలు తీసుకున్న నిర్ణయానికి తాను కట్టుబడి ఉంటానని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గండ్రత్ సుజాత తెలిపారు. టికెట్ల పంపిణీ విషయంలో కాంగ్రెస్ అధిష్టానం డబ్బులుంటేనే రాజకీయాలు చేయాల్సిన పరిస్థితి సృష్టించిందన్నారు. రాజకీయాల్లో ఉండాలంటే కేవలం డబ్బులుంటేనే సరిపోతుందా అని ప్రశ్నించారు. డబ్బులున్నోళ్లకే సీట్ల కేటాయింపు జరిగిందన్నారు. టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ముఖం చాటేసి, ఢిల్లీకి పోయి సీట్ల పంపిణీ చేపట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 2018లో ఆదిలాబాద్ నుంచి టికెట్ ఇచ్చినప్పుడు డబ్బులు కనపడలేదా అని ప్రశ్నించారు.

### ఆదిలాబాద్ రెబల్‌గా సంజీవ్‌రెడ్డి

కాంగ్రెస్ అధిష్టానం పార్టీ టికెట్‌ను సీనియర్లను కాదని, బీజేపీ నుంచి వలసొచ్చిన ఆర్‌ఎస్‌ఎస్ కార్యకర్త కంది శ్రీనివాస్‌రెడ్డికి ఇచ్చిందని కార్యకర్తలు ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్టీ నిర్ణయాన్ని మార్చుకోవాలని హెచ్చరించారు. లేనిపక్షంలో పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి రామచంద్రారెడ్డి అల్లుడు సంజీవరెడ్డిని ఆదిలాబాద్ నియోజకవర్గం నుంచి రెబల్ అభ్యర్థిగా పోటీ చేస్తారని కార్యకర్తలు స్పష్టం చేశారు. టికెట్ ఆశించిన నాయకులు ఎన్నో సంవత్సరాలుగా పార్టీ జెండాను మోస్తున్నామని, కష్టకాలంలో కార్యకర్తలకు అండగా ఉన్న వారిని కాదని అధిష్టానం కేవలం డబ్బులున్న వారికి టికెట్ ఇచ్చిందని నిరసన వ్యక్తం చేశారు. ఆర్‌ఎస్‌ఎస్ కార్యకర్త కంది శ్రీనివాస్‌రెడ్డికి ముస్లింలు ఎలా ఓటేస్తారని కార్యకర్తలు ప్రశ్నించారు.

### బోథ్ నియోజకవర్గంలో ఆందోళన

బోథ్ టికెట్ విషయంలో అధిష్టానం నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ నాయకులు, కార్యకర్తలు ఆందోళనబాట పట్టారు. పార్టీ సీనియర్లు నరేశ్ జాదవ్, ఆడే గజేందర్ ఆధ్వర్యంలో ఇచ్చోడలో భారీ ర్యాలీ నిర్వహించి నిరసన తెలిపారు. పార్టీ కోసం దశాబ్దాలుగా సేవ చేస్తున్న వారిని కాదని కాంగ్రెస్ నాయకుడు ప్రేమ్‌సాగర్‌రావు సూచించిన వన్నెల అశోక్‌కు టికెట్ ఎలా ఇస్తారని ప్రశ్నించారు. బోథ్ అభ్యర్థి విషయంలో అధిష్టానం తన నిర్ణయాన్ని మార్చుకోవాలని, లేనిపక్షంలో తమ నిర్ణయాన్ని ప్రకటిస్తామని నాయకులు సూచించారు.

### సీనియర్లు పోటీలో ఉంటారు..



ఆదిలాబాద్ టికెట్‌ను కాంగ్రెస్ అధిష్టానం సీనియర్‌ను కాకుండా వేరే వ్యక్తికి కేటాయించింది. ఆర్‌ఎస్‌ఎస్ నుంచి వచ్చిన వ్యక్తికి టికెట్ ఇవ్వవద్దని సూచించాం. ఈ రోజు జరిగిన సమావేశంలో డీసీసీ అధ్యక్షుడు సాజిద్‌ఖాన్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సుజాత, సీనియర్ నాయకుడు సంజీవ్‌రెడ్డిలో ఒకరిని పోటీలో నిలబెట్టాలని కార్యకర్తలు నిర్ణయం తీసుకున్నారు.

-షేక్ ముబాకర్, కాంగ్రెస్ నాయకుడు, ఆదిలాబాద్



ఆదిలాబాద్‌లో మాట్లాడుతున్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గండ్రత్ సుజాత



ఇచ్చోడ : మండలకేంద్రంలో ర్యాలీ తీస్తున్న కాంగ్రెస్ నాయకులు



ఇచ్చోడ : సమావేశంలో అశోక్ మాకు వద్దంటూ చేతులెత్తిన కార్యకర్తలు

# సమన్వయంతో పని చేయాలి

- ఎన్నికల సీనియర్ డిప్యూటీ కమిషనర్ నితేశ్ వ్యాస్

ఆసిఫాబాద్/నస్పూర్, అక్టోబర్ 30 : అసెంబ్లీ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ, ఎన్నికల నిర్వహణను సజావుగా సాగేందుకు అధికారులు సమన్వయంతో పని చేయాలని ఎన్నికల సీనియర్ డిప్యూటీ కమిషనర్ నితేశ్ వ్యాస్ అన్నారు. న్యూఢిల్లీ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్లు, పోలీసు అధికారులు, రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్, రెవెన్యూ అధికారులతో సోమవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నామినేషన్లను పూర్తిగా పరిశీలించి ఏమైనా తప్పులుంటే వెంటనే సంబంధిత అభ్యర్థులకు లిఖితపూర్వకంగా సమాచారం అందించాలన్నారు. అలాగే ఓటరు నమోదు దరఖాస్తులను పూర్తిస్థాయిలో పరిశీలించాలని, ఎన్నికలకు వారం ముందే ఓటర్ స్లిప్పుల పంపిణీ పూర్తి చేయాలని, పోలింగ్ నిర్వహణకు ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలను నియోజకవర్గాలకు కేటాయించాలని, పోలింగ్ రోజున అదనపు ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలను అందుబాటులో ఉంచాలని సూచించారు. జిల్లాకేంద్రంలోని కలెక్టరేట్ భవనంలో గల వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి కలెక్టర్ బోర్కడే హేమంత్, అదనపు కలెక్టర్లు దీపక్ తివారీ, దాసరి వేణు, ఎస్పీ సురేశ్ కుమార్‌తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని రెండు నియోజకవర్గాల్లో 597 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. పోలింగ్ సిబ్బంది నియామకం, సామగ్రి పంపిణీ, సర్వీస్ ఓటర్లు, పోస్టల్ బ్యాలెట్ల కోసం ఏర్పాట్లు చేశామని చెప్పారు. ఎన్నికల నియమావళిని జిల్లాలో పటిష్టంగా అమలు చేస్తున్నామని తెలిపారు. సమీక్షలో డీఎస్పీలు, నోడల్ అధికారులు, తహసీల్దార్లు, ఎన్నికల విభాగం అధికారులు, అలాగే మంచిర్యాలలో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బదావత్ సంతోష్, అదనపు కలెక్టర్లు రాహుల్, మోతీలాల్, డీసీపీ సుధీర్ రాంనాథ్ కేకన్, రిటర్నింగ్ అధికారులు రాములు, దత్తు, ఏసీపీలు, ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.

తెలంగాణ ప్రభుత్వము
జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖాధికారి కార్యాలయము-ఆదిలాబాద్
TSPB, Hyderabad Notification No.172/TSPMB/Admission/A Y 2023-24, Dt.21.10.2023

పత్రిక ప్రకటన

తెలంగాణ పారామెడికల్ బోర్డు ఆదేశానుసారము ఈ క్రింద తెలిపిన ఇన్స్టిట్యూట్ నందు రెండు (2) సంవత్సరాల వివిధ పారామెడికల్ కోర్సులకు అభ్యర్థుల నుండి ధరఖాస్తు కోరబడుచున్నవి.
**విద్యార్హత :** ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులై ఉండవలెను. బై.పి.సి. గ్రూప్‌కి మొదటి ప్రాధాన్యత.
**ధరఖాస్తు చేయు విధానము:** కార్యాలయము నుండి ధరఖాస్తు ఫారాన్ని తీసుకొని సంబంధిత విద్యార్హత పత్రాలు, కుల మరియు ఆధాయ ధృవ పత్రాలు జతపరిచి జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖాధికారి గారి కార్యాలయము నందు తేది: 31.10.2023 లోపు సమర్పించవలెను.
**ఎంపిక విధానము:** జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి గారి అధ్యక్షతన తెలంగాణ పారామెడికల్ బోర్డు ఆదేశానుసారము ఎంపిక జరుగుతుంది.
**ఫీజు వివరములు:** 1.సంవత్సరానికి ఫీజు ప్రభుత్వ కోట రూపాయలు 13,000/-
2. సంవత్సరానికి ఫీజు మేనేజ్‌మెంట్ కోట రూపాయలు 40,000/-

| Sl. No. | Name of the Institute | Details of Courses along with Seats capacity | | | |
|---|---|---|---|---|---|
| | | DMLT | DRGA | DOA | DPMHA(M) |
| 1. | Dr.S.Pawar Institute of Paramedical Sciences College, Mavala, Adilabad Cell:8074507008,9701270981 | 30 | 30 | 30 | 30 |

మరిన్ని వివరాలకు www.tspmb.telangana.gov.in website ని సందర్శించండి.
సం/- జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి, ఆదిలాబాద్.